తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శనివారం 18 జనవరి 2025
పేజీలు-22

## కేటీఆర్ శాంతియుతంగా ధర్నా చేయాలి

**మాజీ ఎంపీ వి.హనుమంత రావు**



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల గురించి ఢిల్లీలో మాట్లాడిండు. కేటిఆర్ కు దమ్ముంటే ఢిల్లీలో మాట్లాడాలని మాజీ ఎంపి వి హనుమంతరావు అన్నారు. ఆయన శాంతి యుతంగా ధర్నా చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. పవర్ లో ఉన్నప్పుడు ధర్నా చౌక్ గుర్తు రాలేదు. మేము కాపాడిన ధర్నా చౌక్ లో కేటిఆర్ రోజు ధర్నా చేసినా మాకు అభ్యంతరం లేదని అన్నారు. అమిత్ షా నిండు రాజ్య సభ లో అంబేద్కర్ ను అవమానించిండు.

# కొండెనిక్కిన ఆయిల్ ధరలు





**స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పతనం కారణంగా, దేశీయ చమురు-నూనె గింజలపై తీవ్ర ప్రభావం**

**దేశంలోని చమురులో ఆవాలు-నూనె గింజలు, వేరుశెనగ నూనె, సోయాబీన్ నూనె, ముడి పామాయిల్, పత్తి గింజల నూనె ధరలు పెరిగాయి**

**నూనెగింజల మార్కెట్‌లో నష్టాలు చవిచూశాయి.**

**హైదరాబాద్**

మలేషియా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పతనం కారణంగా, దేశీయ చమురు-నూనె గింజలపై తీవ్ర ప్రభావం పడింది. దేశంలోని చమురులో ఆవాలు-నూనె గింజలు, వేరుశెనగ నూనె, సోయాబీన్ నూనె, ముడి పామాయిల్, పత్తి గింజల నూనె ధరలు పెరిగాయి. నూనెగింజల మార్కెట్‌లో నష్టాలు చవిచూశాయి. అయితే ఇవాళ కాస్త నూనె గింజల ధరలు మెరుగుపడుతుండగా, వేరుశనగ నూనె గింజలు, సోయాబీన్ నూనె గింజల ధరలు మునుపటి స్థాయిలోనే ఉన్నాయి. దేశీయంగా ఎడిబుల్ ఆయిల్స్ ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఆవాల - మిగతా2లో



## రోడ్ల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబదితాధికారులపై చర్యలు తప్పవన్న కలెక్టర్ :**

**కడ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్**



**కొడంగల్ జనవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :**

ప్రజా అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు, కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర - మిగతా2లో

## ఎస్సీ వర్గీకరణ చేసేదాకా ఉద్యమం ఆగదు

**డప్పు వాయిద్యాలతో నాట్యాలతో భారీ ర్యాలీ**

**'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పుల రమేష్**



**అల్లాదుర్గం జనవరి 17 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గ్. ఎస్సీ వర్గీకరణ చేసేదాకా ఉద్యమం ఆగదని లక్ష డప్పుల మహా కల ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పుల రమేష్ అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం. జూనియర్ కాలేజీ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు మాదిగల ధర్మ యుద్ధ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ 'వెయ్యి - మిగతా2లో

# కొండెనిక్కిన ఆయిల్ ధరలు

-మొదటిపేజీ తరువాయి

బంపర్ ఉత్పత్తి జరుగుతున్న తరుణంలో ఇదీ పరిస్థితి. ఇప్పటికీ ఆవాల నూనె కిలోకు పది రూపాయలు పెరిగింది. ఈ విధంగా వేరుశెనగ నూనె ధరలు రూ.15 నుంచి 20 పెరగ్గా, శుద్ధి చేసిన సోయాబీన్ ధరలు కూడా రూ.10 నుంచి 15 వరకు పెరిగాయి. విదేశీ నూనెలు కూడా పెరిగాయి. ప్రభుత్వ నియంత్రణ కొరవడడంతో వంటనూనెల ధరలు స్పెక్యులేటర్లపైనే ఆధారపడి ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే నూనెల ధరలు కూడా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారమలేషియా ఎక్స్ఛేంజ్‌లో క్షీణత కొనసాగుతోంది. చికాగో ఎక్స్ఛేంజ్‌లో మెరుగుదల ఉంది. వచ్చే నెలలో మార్కెట్లకు కొత్త ఆవాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆవాలు, కందుల ధరలు తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఆవాలు ఈసారి ఎటువంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోలేదు. ఎందుకంటే ఊంఈఇఆ, ఔంఈఇఆ వంటి సహకార సంస్థలు చాలా నియంత్రణలో మార్కెట్‌లో ఆవాల స్టాక్‌ను విడుదల చేశాయి. 2024-25 సంవత్సరం (నవంబర్-అక్టోబర్) మొదటి రెండు నెలల్లో భారతదేశం ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిలో 13.03 శాతం పెరుగుదల నమోదు చేసింది.ఇటీవలి కాలంలో వేరుశనగ, పత్తి గింజల ధరల్లో మెరుగుదల కనిపించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అన్ని రాష్ట్రాల్లోనూ ఈ నూనె గింజల ధరల్లో క్వింటాల్‌కు రూ.15-20 మెరుగుపడడం, ఈ నూనె గింజల ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గడం, వేరుశనగ నూనె, పత్తి గింజల తగ్గుదలకు ప్రధాన కారణం. నూనె. సోయాబీన్ డీగమ్ ఆయిల్ దిగుమతికి కిలోకు రూ.102 వస్తుందని మార్కెట్ వర్గాలు తెలిపారు. కానీ డబ్బు సమస్య కారణంగా దిగుమతిదారులు ఈ నూనెను ఓడరేవుల్లో కిలో రూ.97 ధరకు విక్రయిస్తున్నారు. ఈ తక్కువ ధరకు విక్రయించడం వల్ల సోయాబీన్ నూనె ధరలు తగ్గుతున్నాయి. మలేషియా ఎక్స్ఛేంజ్ పతనం కాకుండా, అధిక ధరలకు కొనుగోలు చేయకపోవడంతో సీపీఓ, పామోలిన్ ఆయిల్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ నూనెల ధరలు మాత్రమే ఎక్కువగా ఉన్నాయని, వాస్తవానికి కొనుగోలుదారుల కొరత చాలా ఎక్కువగా ఉందంటున్నారు మార్కెట్ వర్గాలు.మలేషియాలో పామ్, పామోలిన్ ఆయిల్‌పై దిగుమతి సుంకం ధరలలో హెచ్చుతగ్గుల గురించి మన చమురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే నూనె-నూనె గింజల ఉత్పత్తిని పెంచడం అసాధ్యం. తలసరి ఎడిబుల్ ఆయిల్ వినియోగం చాలా తక్కువగా ఉన్నందున ఎడిబుల్ ఆయిల్ ధర స్వల్పంగా పెరిగితే బడ్జెట్ చెడిపోతుందనే అపోహ క్రియేట్ చేశారన్నారు. అందుకు భిన్నంగా ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న ధరలతో సతమతమవుతున్న ఎడిబుల్ ఆయిల్ ధరల పెంపునకు శ్రీకారం చుట్టడం వల్ల నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు రైతులను పురికొల్పడంతోపాటు దేశంలోని విలువైన విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని తగ్గించవచ్చు.ఆవాలు నూనె గింజలు ? క్వింటాల్‌కు రూ. 6,550-6,600. వేరుశనగ ? క్వింటాల్‌కు రూ. 5,850-6,175. వేరుసెనగ నూనె మిల్లు డెలివరీ (గుజరాత్) ? క్వింటాల్‌కు రూ. 13,850. వేరుశనగ శుద్ధి చేసిన నూనె ? టిన్‌కు రూ. 2,105-2,405. ఆవాల నూనె దాద్రీ ? క్వింటాల్‌కు రూ. 13,550. ఆవాలు పక్కి ఘనీ ? ఒక్కో టిన్ రూ. 2,300-2,400. ఆవాలు కచ్చి ఘనీ ? ఒక్కో టిన్ రూ. 2,300-2,425. నువ్వుల నూనె మిల్లు డెలివరీ ? క్వింటాల్‌కు రూ. 18,900-21,000. సోయాబీన్ ఆయిల్ మిల్లు డెలివరీ ఢిల్లీ ? క్వింటాల్‌కు రూ. 13,500. సోయాబీన్ మిల్ డెలివరీ ఇండోర్ ? క్వింటాల్‌కు రూ. 13,300. సోయాబీన్ నూనె దేగం, కండ్ల ? క్వింటాలుకు రూ.9,650. సీపీఓ మాజీ కండ్ల ? క్వింటాల్‌కు రూ. 12,950. పత్తి గింజల మిల్లు డెలివరీ (హర్యానా) ? క్వింటాల్‌కు రూ. 12,100. పామోలిన్ ఖీఃఆ, ఢిల్లీ ? క్వింటాల్‌కు రూ. 14,200. పామోలిన్ ఎక్స్-కాండ్లా ? క్వింటాల్‌కు రూ. 13,300 (ఊూ లేకుండా). సోయాబీన్ ధాన్యం ? క్వింటాల్‌కు రూ.4,400-4,450. సోయాబీన్ లూజ్ ? క్వింటాల్‌కు రూ.4,100-4,200.

# ఎస్సీ వర్గీకరణ చేసేదాకా ఉద్యమం ఆగదు



-మొదటిపేజీ తరువాయి

గొంతులు - లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ప్రముఖ కవి - రచయిత 'డప్పోల్ల రమేష్' ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనకు ఈ దేశంలో అంబేద్కర్ దారిలో నడిచిన సిసలైన పోరాటం 'దండోరా' అని కొనియాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో నిర్వహించే 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముప్పై సంవత్సరాల మాదిగ దండోరా పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు మాదిగలకు న్యాయమైన తీర్పును ఇచ్చిందన్నారు. కావున వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్ని సామాజిక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘకాలం పోరాటం చేసి సాధించిన వర్గీకరణ అమలు జాప్యం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీల పేరు మీద అధ్యయనాల పేరు మీద కాలయాపన చేయడం సరికాదన్నారు. గతంలో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఇచ్చిన రిపోర్టులు అన్ని వర్గీకరణకు అనుకూలంగా వచ్చాయని గుర్తు చేశారు. కాబట్టి వెంటనే వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ రాలికి మద్దతుగా శేషారెడ్డి గారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దతు తెలపడం జరిగింది. ఈ మహా ర్యాలికి అల్లాదుర్గ మండలంలోని ప్రతి ఒక్క డప్పు కళాకారులు పాల్గొని ర్యాలిని విజయవంతం చేయడం జరిగింది. డప్పు కళాకారులతో పాటు మాదిగ మరియు మాదిగ ఉప కులం అయినటువంటి బేడ బుడగ జంగం ప్రజలు కూడా ఈ యొక్క ర్యాలీలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా త్వరగా అమలు చేయాలని అల్లాదుర్గంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలిలో సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, నక్క సూర్యకుమార్ బసన్న గారి బాలకిషన్.,పల్లెగడ్డ నర్సిములు, కాశపాక ఇమ్మయ్య, పోచయ్య, డప్పు దుర్గయ్య , డప్పు రాజు , బసన్నగారి రమేష్ ,తర్లపల్లి రాజు, మాణిక్యం , బాబు, దుర్గయ్య ,శంకర్, శివకుమార్ నరసింహులు మచ్చేందర్, నర్సింలు ,పెద్దాపురం మొగులయ్య,చిల్వర్ రవి , అశోక్ లింగయ్య , నరసింహులు, రెడ్డిపల్లి భూమయ్య ,సాయిలు, భూమయ్య పెద్దపూర్, ముప్పరం రాజు,అప్పాజీ పల్లి సంగయ్య, బెడ బుడగ జంగం పాపయ్య, సిద్దు పాల్గొన్నారు.

## రోడ్ల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



-మొదటిపేజీ తరువాయి

అంశాలపై శుక్రవారం కడ కార్యాలయం లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .రోడ్డు నిర్మాణాలు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖల ఇంజనీయర్లు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి అంచనాలు రూపొందించాలన్నారు, పనులు చేపట్టే క్రమంలో నీటి సరఫరా పైప్ లైన్, విద్యుత్ స్తంబాలు మార్చేందుకు అయ్యే ఖర్చులను ఉమ్మడి తనిఖీలు నిర్వహించి నివేదికలు రూపొందించాలని సూచించారు. నీటి సరఫరా చేసే పైప్ లైన్ లపై ఎలాంటి రోడ్లు వేయవద్దని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, పనులు హడావిడిగా కాకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లు వేసే క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు, రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ముందస్తుగానే తొలగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు, రోడ్లకు ఇరువైపులా ముందస్తుగానే క్షేత్ర స్థాయిలో పరిశీలించి నీటి సరఫరా పైపు లైన్, విద్యుత్తు స్తంభాలను గుర్తించి వాటిని తొలగించి వాటిని మార్చుకోవాలని సూచించారు. రోడ్డు వేసే క్రమంలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తుగానే మార్కింగ్ చేస్తూ సరిహద్దులను నిర్ధారించాలని కలెక్టర్ తెలిపారు, రోడ్డు పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించుకొని సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు, అటవీ ప్రాంతంలో రోడ్లు వేసే క్రమంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు ఇప్పటికీ కడ పనులు మంజూరు చేసినప్పటికీ గ్రౌండింగ్ కాని పనులు వెంటనే ప్రారంభించాలి మంజూరు అయిన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ అన్నారు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్తు శాఖలు ఎస్సీలు సమావేశాలు పక్కా సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అధికారులకు సూచించారు, ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఇ నీలవతి, సంజీవ రెడ్డి, మిషన్ భగీరథ ఏస్ఇ జగన్మోహన్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఇంజినీరింగ్ విభాగం డిఇ, ఇఇ లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు సర్వే ను పరిశీలించిన కలెక్టర్

**నల్గొండ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ సర్వే బృందాలను ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి ,గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలలో నూతన రేషన్ కార్డుల జారీ కై నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు.రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని ,జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు .ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆమె తెలిపారు.

## రైతు భరోసా భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను స్వకరణ



జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల పరిధిలోని చిలేపల్లి ఎల్గోయి కొల్లూరు దేవరంపల్లి చీలమామిడి గుంతమర్పల్లి సంఘం కె బిడెకన్న గ్రామాల లో రైతు భరోసాలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీలేపల్లి మరియు చిలేపల్లి తండా గ్రామాలలో ట్రైన్ కలెక్టర్ మనోజ్ పాల్గొన్నారు. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులు అయిన రైతుల ఒదరికీ రైతు భరోసా అందే విధంగా చూడాలని సూచించారు. అలాగే ఎల్గోయి గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి పాల్గొని సర్వేను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిరుమలరావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సర్వేయర్ నర్సింలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు శివకుమార్ ఏ ఈ ఓ లు సుకుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం రూ.25,62,300 లు





గద్వాల జనవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని శు క్రవారం లెక్కించగా హుండీ ఆదాయం రూ.25,62,300లు లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. గత ఏడాది రూ.24,07,139 కాగా, ఈ ఏడాది అధికంగా రూ.1,55,171లు ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం హుండీ లెక్కించగా రూ.1,32,406 లు రాగా గత ఏడాది రూ.1,08,406 తో ఈసారి రూ.23,556లు ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో జరగగా పలువురు భక్తులు పాల్గొని లెక్కించారు. స్వామివారి లడ్డు ప్రసాదం క్యాలెండర్ వస్త్రము, సేవకులకు ఇవ్వడం జరిగింది. ఎస్వీఎస్ స్వచ్ఛంద సంస్థ అభిలాష్ ఆధ్వర్యం లో గత కొన్నేళ్లుగా స్వామి వారి హుండీ లెక్కింపు ఇతర సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పలువురు మన్ననలు పొందిందని ప్రశంసించారు.

# సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి

- నర్సాపూర్ లో పార్టీ జెండా ఆవిష్కరణ
- 25న బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు అన్నారు.పార్టీ పిలుపుమేరకు శు క్రవారం నర్సాపూర్ లో సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను ఈ నెల 25వ తేదీ నుండి 28 వరకు నిర్వహిస్తు న్నామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న అనేక ప్రజా కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఎం అని కొనియాడారు. ఎక్కడ భూమి సమస్యలు ఉన్న రైతు వ్యవసాయ కూలీల కార్మిక కనీస వేతనాలు నిరుద్యోగ యువత విద్యార్థి ఉద్యమాలకు ఊపిరిపోస్తున్న పార్టీ అని గుర్తు చేశారు.ఈ మహాసభలు భవిష్యత్తు కాలంలో ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం ఉద్యమ కార్యాచరణ చర్చించి తీర్మాణాలు చేసి పోరాటాలకు సిద్ధం కాభోతుందని అన్నారు. ప్రజా, కార్మిక, వ్యవసాయ కూలీల, అనేక సమస్యల పై



నిరంతరం పోరాటాలు చేసే సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు పొలిట్‌బ్యూరో సభ్యులు బృందకరత్, బీవీ రాఘవులు ,జాతీయ నేతలు నాగయ్య, సాయి బాబా తదితరులు వస్తున్నారని పెద్ద సంఖ్యలో 25నా నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నలని కోరారు. కార్యక్రమంలో నాఘభూషణం, శేఖర్, నర్సింలు, మల్లేశం, ప్రవీణ్, రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ కొండ లో జోగిని,ఒంటరి,మహిళల సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి 17

నారాయణపేట నియోజకవర్గంలోని కోయిల్ కొండా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో జోగిని, ఒంటరి, మహిళలకు సంక్షేమ పథకాలు -సామజిక అంశాలు ఓ ఎం ఐ ఎఫ్ ఆధ్వర్యంలో మహిళలు సమాజం లో ఎదుర్కుంటున్న సమస్యలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ (చైల్డ్ డెవలప్మెంట్ ప్రొటాక్షన్ ఆఫీసర్ ) శైల మాట్లాడుతూ సమాజం లో మహిళలు చాలా విషయాల్లో వెనుకబడి పోతున్నారు దానికి ప్రధాన కారణం నిరక్షరాస్యత,మూఢనమ్మకాలు,ఆర్థిక పరమైన మత పరమైన ఇతర కారణాలు ఉండటం వల్ల సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలను ముందుకు తీసుకుపోవడంలో విఫలం ఐతున్నం కాబట్టి ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు వారికి కలిగిన పిల్లల్ని అబ్బాయి కానీ అమ్మాయి కానీ ఎటువంటి వివక్ష చూపకుండా సమానంగా పెంచి అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు కూడా అన్ని విషయాలలో ప్రోత్సాహం అందించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చుటకి తల్లిదండ్రుల పాత్ర కీలకమైనది అని తెలియజేశారు.సమాజం లో రోజురోజుకి పెరిగిపోతున్న ఈ లింగ వివక్షకు మహిళల పట్ల జరుగుతున్న అగాయిత్యాలకు చరమగీతం పాడల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది అన్నారు.మహిళల పట్ల గౌరవంగా మెలుగుతూ వారికి సమానమైన గౌరవం ఇచ్చి వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధించగలరు అని తెలిపారు.సఖి సెంటర్ సెంటర్ అడ్మిన్ సౌజన్యా మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్స్,సుకన్య సమృద్ధి యోజన లేబర్ కార్డు ప్రయోజనాల్ని ప్రతి ఒక్కరూ ప్రయోజనాలు పొందాలి అని తెలిపారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో వివిధ విభాగాలను గురించి రష్మిత (ఉమెన్ %డ% చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్) బాలల హక్కుల గురించి వారికి ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ లు అయిన 1098 గురించి బాల్య వివాహాల నిరోధించడం గురించి క్షుణ్ణంగా మాట్లాడారు.ఓ ఎం ఐ ఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఓ ఎం ఐ ఎఫ్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు ఓ ఎం ఐ ఎఫ్ అవగాహన కార్యక్రమాలు చాలా బాగున్నాయి ప్రజలకు చాలా ఉపయోగ పడతాయి అని అన్నారు.మహిళలు ఈ సందర్భంగా ఇలాంటి





కార్యక్రమాలు ఇంకా ఎక్కువ సంఖ్యలో జరిగాలని కోరారు.భూమిక ఉమెన కలెక్టివ్ మండల కో ఆర్డినేటర్ నాగమ్మ మాట్లాడుతూ వారు గ్రామాలలో అందిస్తున్న సేవలు, మహిళలకు గల చట్టాలు,లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలన, టోల్ ఫ్రీ నంబర్స్ ప్రాధాన్యత గురించి మట్లాడారు.అరుణ (ఉమెన్ - చైల్డ్ వెల్ఫేర్ గారు మాట్లాడుతూ మహిళాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. మహిళలు అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ రఘు సార్ మట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ మరియు సాధికారత కోసం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఏర్పడిందని అన్నారు.మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకర్ల నుండి ఋణాలు తీసుకొని ఎదగాలన్నారు. పద్మ భూమిక ఉమెన్ కలెక్టివ్ కో ఆర్డినేటర్ మట్లాడుతూ మహిళల రక్షణ కోసం,హింసకు గురి అయిన మహిళలకు, 24 గంటలు తక్షణ మరియు అత్యవసర సేవల కోసం హెల్ప్ లైన్ 18004252908 నంబర్ కు ఫోన్ చేయవచ్చు లేదా సఖి కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.ఓ ఎం ఐ ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ గారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో దాదాపు 350 గ్రామాలలో జోగిని,దళిత,ఒంటరి మహిళలపై,మరియు డ్రాపౌట్ చిల్డ్రన్స్ పై పని చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో కోయిల్ కొండా పంచాయతీ సెక్రటరీ రమేష్,ఓ ఎం ఐ ఎఫ్ మండలకో ఆర్డినేటర్ కృష్ణ,రాములు,హెల్త్ వర్కర్స్ లాలమ్మా,స్వాతి,నాగమణి, పద్మ 40 మంది జోగిని,ఒంటరి దళిత మహిళలు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కార్యానికి ఎంపికైన మండికారి బాలాజీ

**నాగర్ కర్నూల్ జనవరి 17 ప్రజా జ్యోతి (ప్రతినిధి)**

తెలుగు భాష ,తెలుగు సంస్కృతి , తెలుగు వైభవం , తెలుగు సాహిత్యం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొదటి సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ రైటర్స్ ఫోరమ్ , వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న విజయవాడలో జరుగుతున్న జాతీయ ప్రతిభా పురస్కారానికి మన నల్లమలకు చెందిన ప్రముఖ వచనకవి మండికారి బాలాజీ ఎంపిక య్యారు. వీరికి శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ గారు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అంద జేయనున్నారని శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ,కార్యదర్శి ఈశ్వరీ బాయిలు పంపిన ఆహ్వానంలో తెలియజేసారు. ఇదిలా ఉండగా శ్రీ శ్రీ కళావేదికలో మండికారి బాలాజీ అనేక సామాజిక అంశాలయిన కుల రక్కసి , యువతపై డ్రగ్స్ ప్రభావం , స్నేహం , చరవాని , దేశభక్తి , సోషల్ మీడియా , మానవనైజం , భ్రూణ హత్యలు , వృద్ధాశ్రమం , ప్రకృతి భీభత్సం , స్వాతంత్ర్య సమర యోధులు , బతుకు జట్కాబండి , ఆమె , మనిషి మానవత్వం , ఓటు నోటు , యువత భవిత , మాయమైపోతున్న మనిషి , నైజం , మంతకలుస్తున్న మానవత్వం , పర్యావరణానికో మొక్క నాటుదాం , తెలుగు జాతికీర్తి శిఖరం ఎన్టీఆర్ , పుడమితల్లి అంశాలపై చేసిన రచనలు టాప్ లిస్టులో నిలిచాయి ఈ సందర్భంగా సమస్త ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి చిత్రకారుడు మండికారి బాలాజీ మాట్లాడు తూ సామాజిక అంశాల పై రచనలను ప్రోత్సహిస్తూ, చైతన్య వంతమైన సమాజాన్ని నిర్మిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సారధి కత్తిమండ ప్రతాప్ నన్ను జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడంపై హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బాలాజీ తెలిపారు. అచ్చంపేట నల్లమల్ల ముద్దుబిడ్డ సామాజిక వేత్త బాలాజీ కి పురస్కారం రావడం పట్ల దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షులు డబ్బికార్ శ్రీనివాసులు , ప్రముఖ సాహిత్య మిత్రులు కళ్యాణ్ కార్ గోపాల్ జీ, కమలేకర్ నాగేశ్వర్ రావు , మల్లేకేడి రామోజీ , శ్రీమతి పోల సాయిజ్యోతి ,మిత్ర మండలి సభ్యులు , అంజనీ మాత సేవా సమితి సభ్యులు అభినందనలు తెలిపారు. దీంతోపాటు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని పలువురు కవులు మేధావులు ఈ ప్రాంత కవికి జాతీయ సాయి పురస్కారం రావడం సంతోషకరమని తెలియజేస్తూ మండికారి బాలాజీకి ఈ ప్రాంత ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.




# గ్రామ సభలో లబ్ధిదారులను గుర్తచాలి జెడ్పీ సీఈఓ రమేష్

**జగదేవపూర్: జనవరి17 (ప్రజాజ్యోతి)**

ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించాలని జెడ్పి సీఈవో రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కూలీలకు వంద రోజులు పని కల్పించే విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. గ్రామాల్లో నర్సరీ పల్లె ప్రకృతి తదితర అభివృద్ధి పనులను నిర్వహించాలన్నారు. ఆత్మీయ భరోసా పథకం కింద సరైన అర్హులను గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో సర్వే ద్వారా గుర్తించిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభల్లో చదివి వినిపించి అందరి సమక్షంలో లబ్ధిదారులను ఎన్నుకోవాలని సూచించారు. మండల కార్యాలయంలో రికార్డుల పరిశీలన అనంతరం అధికారుల పనితీరుకు




సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, సూపర్ డెంట్ ఆంజనేయులు, ఏపీ ఓ శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఇళ్లపై వేలాడుతున్న యమపాశాలు బిక్కుబిక్కుమంటూ ప్రజల జీవనం

## - విద్యుత్ తీగలు సరిచేయాలని విన్నపాలు

**జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం గ్రామాలలో చాలా చోట్ల ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకో వడం లేదు. ఫలితంగా ప్రజలు బిక్కుబిక్కుమం టూ జీవనం సాగిస్తున్నారు. విద్యుత్ తీగలు ఇంటికి ఆనుకొని ఉండటంతో పలుమార్లు విద్యుత్ షాక్లు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షార్ వచ్చిన సమయంలో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీయాల్సి వస్తుందని చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు సరి చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తు న్నారు. దీంతో ప్రజలు తమకు తోచిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కర్రల సహాయం తో వేలాడుతున్న తీగలు పైకి చేసి సరి చేసుకుంటున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేదీ గత ఏడాది జనవరి నెలలో పొట్టిపల్లిలో బాలుడు గాలిపటం ఎగురవేస్తుండగా విద్యుత్ షార్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఝరాసంగంలో ఇం. టిపై ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఓ యువకుడు మృత్యువాత పడ్డాడు. పలు ఘటనలు చోటుచేసకున్నా అధికారులు స్పందించడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ తీగలు సరి చేయాలి. ఇళ్ల పై వేలాడు తున్న విద్యుత్ తీగలను సరిచేయాలి. ప్రమాదాలు జరిగి మృత్యు వాత పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.





# అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలి:జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి17:**

నారాయణపేట జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం తెలిపారు.శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు అయినా సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ బెన్ షాలం కోస్గి మండలం సర్జకణపేట,మక్తల్ మండలం దాసరి దొడ్డి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకం గా జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామునిపట్ల లోని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు తనిఖీ

## - జిల్లా కలెక్టర్ మను చౌదరి






**చిన్నకోడూర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రభుత్వం పథకాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి నిరు పేదలకు అందేలా ప్రభుత్వం అధికారులు పని చేయాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందరికీ అందేతట్లు చర్యలు తీసు కోవాలన్నారు. నిరుపేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆచార్య, విజయలక్ష్మి ,ఎంపీడీవో జనార్ధన్ ,ఎంపిఓ సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత, తాజా మాజీ సర్పంచ్ జెరిపోతుల శ్రీనివాస్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణేష్, నరేష్ భానుచందర్, డీలర్ ఆకుల భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**– ఎఫ్టీఏ వ్యవస్థాపకులు కుకునూరి శేఖర్**

**జగదేవపూర్: జనవరి17 (ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయస్సును పెంచే ఆలోచన తక్షణమే విరమించు కోవాలని నిరుద్యోగుల జీవితాల లో కొత్త వెలుగులు నింపే విధంగా ఉద్యోగ కల్పన చేయాలని ఫ్రెండ్స్ టీచర్స్ అసోసియేషన్ వ్యవ స్థాపకులు కుకునూరి శేఖర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల 58 సంవత్సరాలు ఉన్న వయసును 61 సంవత్సరాలకు పెంచారని, ఈ ప్రభుత్వం కూడా 61 సంవత్సరాలను 63 సంవత్సరాలకు పెంచాలని ఆలోచించడం సమంజసం కాదని తెలియజేశారు. ఈ విధంగానే వచ్చే ప్రభుత్వం కూడా 63ని, 67, 70 సంవత్సరాలుగా పెంచుకుంటూ పోతే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎప్పుడు వస్తాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఈ విధమైనటు వంటి నిర్ణయాలు నిరుద్యోగులకు శాపంగా మారుతుందన్నారు. ప్రగతి అంటే విద్య వైద్యం వ్యవసాయం పరిశ్రమల అభివృద్ధి ఉద్యోగ కల్పన సంపద సృష్టి వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థికపరమైన ప్రయోజనాలను ఇవ్వడంలో వెనుకంజ వేయడం మంచిది కాదని ఒక్కొక్క ఉద్యోగి సుమారు 30 సంవత్సరాలుగా చేసిన వారి సేవలను గుర్తించి వెంటనే ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు పెంపు ఆలోచనను వెంటనే విరమించుకొని నిరుద్యోగులకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సంగారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు రాయికోడ్ లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ ఏఎంసీ చైర్మన్ యేసయ్య, ప్రభాకర్, వెంకటేశం, జ్ఞానేశ్వర్, మారుతీ రావు, శివకుమార్, దుర్గేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక కారణాలతో టోల్ ఫ్రీ నెంబర్ మార్పు

**కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్, టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155.**

**సంగారెడ్డి ,జనవరి 17, ప్రజా జ్యోతి న్యూస్ :-**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల పై సందేహాలు ఫిర్యాదుల కోసం గతంలో కేటాయించిన ( 08455-272233) నంబర్ సాంకేతిక కారణాలతో పనిచేయనందున టోల్ ఫ్రీ (08455 276155) కి నెంబర్ మార్పు చేసినట్లు కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ ఒక ప్రకటన లో తెలిపారు. పాత నెంబర్ కి బదులుగా నూతన టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155 ని కేటాయించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. నూతన నెంబర్ కు తమ ఫిర్యాదులను వినతులను ఫోన్ చేసి తెలపాలని నంబర్ మార్పును జిల్లా ప్రజలు గమనించాలన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 17 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారుల ను ఆదేశించారు .ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు .ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని , ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని కలెక్టర్ బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్లు పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు . సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలి. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆమె సర్వే సిబ్బందికి సూచించారు. సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు . కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు , తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత తదితరులు ఉన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో సమస్యలను పరిష్కరిస్తాం:వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు చెప్పటిన మంజీర పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి అని వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేప్పట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో,మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడం జరుగుతుంది అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.శుక్రవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ మంజీర రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ, ఏఈ ఇతర డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శేరిలింగం పల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ, మౌళిక వసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, ప్రజలకు సౌకర్యవంతమైన, మెరుగైన జీవన విధానాన్ని, సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వీరేందర్ గౌడ్,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్, కాలనీ సభ్యులు నారాయణ రావు,కృష్ణ మూర్తి,ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి

**కేశంపేట జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రక్తదానమే మహాదానం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో అధ్యక్ష్యులు పసుల లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ప్రాణదాతలు అవుతారని పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషిని కాపాడడానికి కేవలం రక్తదాతలు అందిస్తున్న రక్తంతోనే వారి ప్రాణాలను కాపాడుతున్నట్లు తెలిపారు. గ్రామం మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఇచ్చిన పిలుపుతో 42 మంది రక్తదానం చేయడనికి ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ లయన్ పి అంజిరెడ్డి పి ఆర్ ఓ పాష క్లబ్ సభ్యులు మోహన్ రెడ్డి జిల్లా చైర్మన్ ఓంకారం,లయన్ యం.అంజయ్య మన్మధ రెడ్డి బ్లడ్ బ్యాంకు బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన గోనే కరుణాకర్ రెడ్డి

**- 100 మంది కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

**చేవెళ్ల జనవరి 17(ప్రజా జ్యోతి):**

ముడిమ్యాల గ్రామానికి చెందిన బిజెపి నేత గోనే కరుణాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గోనె కరుణాకర్ రెడ్డి తన వందమంది బిజెపి నాయకులతో కలిసి శుక్రవారం ముడిమ్యాల గేటు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ కు మహిళలు హారతులు పట్టి బొట్టుపెట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, మహమ్మద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలినవి ఏవి పూర్తిస్థాయిగా అమలు చేయడం లేదన్నారు. రైతులకు 15 వేలు ఇస్తానని 12 వేలు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు కచ్చితంగా రైతు భరోసా 15 వేలు ఇవ్వాలని రుణమాఫీ పూర్తిస్థాయిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గోనె నరేందర్‌రెడ్డి, గోనె రాంరెడ్డి, గోనె దినేశ్‌రెడ్డి, గోనె రాఘవేందర్‌రెడ్డి, గోనె రాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బ్యాగరి శివకుమార్, ఊరడి జంగయ్య, ఎర్రవల్లి,



ప్రభాకర్, ఇ.ప్రభాకర్, ఇ లక్ష్మయ్య, హెచ్.శేఖరప్ప, ఇ.రాములు, వై సుధాకర్, ఇ.జంగయ్య, యు.సూరి, కె.రమేశ్, ఎన్.రాములు, బేగరి సత్తయ్య, చాకలి శ్రీను, ఎస్.మహేందర్, జె.కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు స్వప్న, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శిశుపాల్, బ్యాగరీ నరసింహులు, మాణిక్యం, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, మాజీ సర్పంచ్‌లు హన్మంత్‌రెడ్డి, మల్ రెడ్డి, వెంకటయ్య, అంజన్‌గౌడ్, భాను తేజ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు, డైరెక్టర్ వెంకటేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, కృష్ణ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తోట శేఖర్, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, శేరి రాజు, షేక్ ఆరిఫ్ మియా, ఎస్.మహేందర్, రాఘవేందర్ రెడ్డి, బి.నందు, వై.బాల్‌రాజ్, తెలుగు నవీన్, పాండు గౌడ్, వీరస్వామి, పృధ్వి, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :**

కేపీహెచ్బీ కల్చర్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, మేకల మైకల్, కొండల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, రేష్మ, నజీర్, బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల బీసీ ముఖ్య నాయకుల సమావేశం

**శేరిలింగంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి):**

కస్తూరి గోపాలకృష్ణ జై బిసి జాతీయ అధ్యక్షులు చైర్మన్ ఆధ్వర్యంలో కొండాపూర్ బీసీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో బీసీ తెలంగాణ రాష్ట్ర సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర బీసీ సేవాదళ్ అధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, శేరి లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ టీఎన్జీవోస్ కాలనీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు మధుకర్ చారి,, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి జంగం గౌడ్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్, పెద్దలు శ్రీనివాస్ ప్రభాకర్ యాదవ్ అభిమానులు ముఖ్యులు సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా జై బీసీ అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో బీసీ చైతన్య రథయాత్ర చేపట్టడం జరుగుతుందని మొదటగా శేరిలింగంపల్లి నియోజక వర్గం 10 డివిజన్ లో తిరిగి ఆ తర్వాత బాధ్యతగా పది జిల్లాలలో చుట్టివచ్చి హైదరాబాద్ జిల్లా సహా మిగతా అన్ని జిల్లాలను 33 బీసీల రథయాత్రను చేపట్టి బీసీలను చైతన్యపరిచి ఏకం చేసి రాజ్యాధికార దిశగా తీసుకెళ్దామని చెప్పడం జరిగింది ఈ విషయంలో మేధావులు పెద్దలు బీసీ నాయకులు అందరూ సహకరించి బీసీ రథయాత్రను విజయవంతం చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో మనం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రథయాత్రను శేరిలింగంపల్లి10 డివిజన్ నుంచి ప్రారంభించి హైదరాబాద్ 150 డివిజన్ లో విస్తరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేయతలపెట్టిన రథయాత్రను శాయశక్తుల సమన్వయంతో సహకారంతో తప్పకుండా విజయవంతం చేస్తామని నాకు నమ్మకం ఉంది. అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ సర్పంచ్ నుండి ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ వార్డు నెంబర్ ఎన్నికల్లో పోటీ చేయించి గెలుపు కోసం నూటికి నూరు శాతం సహకరించి మన ఓట్లు మనకే బీసీ ల ఓట్లు బీసీలకు తప్పకుండా వేసుకుందామని బీసీ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ అడుక్కుంటే అగ్రవర్ణాల వారు అధికారం మనకు ఇవ్వరు పోటీ చేసి గెలిచి నిలిచి తీరాలి బీసీల ఐకమత్యమే మనకు బలం ఓటు మన ఆయుధం ఓట్లతో గెలవాలి మన ఓటు మనకు అంటూ నినాదంతో గెలుద్దాం సాధిద్దాం. 26 జనవరి నాడు జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఫిబ్రవరి నెలలో జరగాల్సిన రథయాత్ర మనం సహాయ సహకారాలతో శాయశక్తుల పని చేస్తూ



విజయవంతం చేద్దామని బీసీలకు తెలియజేయడం జరిగింది శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యంగా సేరి లింగంపల్లి బీసీలు సహకరించే విధంగా పోరాటం చేయడం మరియు ఉద్యమ రూపంలో మన ధర్మంగా భావించాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్ణయించడం జరిగింది తేదీ మీకు తర్వాత ఫోన్ల ద్వారా తెలియజేయగలరము. బీసీలు పోటీ చేయడానికి సంసిద్ధం కావాలని మొట్టమొదట శేర్లింగంపల్లిలో పది డివిజన్లో మన జెండా ఎగురవేయాలని దానికి నూటికి నూరు శాతం మేము సహకరిస్తూ ముందుకు వస్తామని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీసీ నాయకులు సంఘానికి సంప్రదించాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా శేర్లింగంపల్లిలో ఉన్న ప్రజానీకం 56% మనం . ఓట్లు మనవే సీట్లు మనవే . 50% సీట్లు గెలవాలని తెలియజేశారు కొండాపూర్ డివిజన్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ముదిరాజు సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా జంగం గౌడ్ ను నియమించడం జరిగింది శేర్లింగంపల్లి 26 జనవరి నాడు జెండా ఎగరేసి కార్యక్రమము సకు సహకరించాలని ఫిబ్రవరిలో జరిగే రథయాత్ర కార్యక్రమంలో బీసీలందరూ సహకరించాలని కోరడం జరిగింది బీసీ పెద్దలు చాలామంది ప్రసంగించడం విశేషం శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మాట్లాడుతూ అన్ని కార్యాక్రమాల్లో మీకు సహకరిస్తామని మీ వెంటే ఉంటామని రథయాత్రలో గాని జెండా కార్యక్రమంలోని అన్ని స్నేహపూర్వకంగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మధుకరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులను సమీకరించి సమన్వయంతో సహకరిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ మీ వెంటే ఉంటూ బీసీ జెండాను ఎగురవేద్దామని చెప్పడం జరిగింది. వందన సమర్పణ ఆర్.కే.సాయన్న ముదిరాజ్ వందన సమర్పణ తెలియజేస్తూ ప్రతిబిసి కార్యకర్త నాయకులు అభిమానులు పెద్దలు సంఘాలు మరియు బీసీలందరూ ఏకమై పోరాటంతో సాకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వందన సమర్పలతో జయప్రదంగా సమావేశం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామశాలలు దోహదపడతాయి

**- ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, జనవరి 17 (ప్రజా జ్యోతి) :**

ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామశాలలు ఎంతో అవసరమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బస్తీలో యువత విజ్ఞప్తి మేరకు పార్ది వాడ బస్తీ కమ్యూనిటీ హాల్ భవనంలో వ్యాయామసాలను ఏర్పాటు శుక్రవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పనులను ప్రారంభించారు. గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.18 లక్షల జీహెచ్ఎంసి నిధులతో వ్యాయామ పరికరాల పనులను సర్కిల్ ఏఈ రాధాకృష్ణ, కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. 10 నుండి 15 రోజుల్లో పరికరాలు అమర్చి యువతకు జిమ్ ను అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. నేటి యువత శారీర దృఢత్వాన్ని పెంచుకునేందుకునే విధంగా ప్రతి రోజు వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుని సన్మార్గంలో నడవాలని పార్దివాడ బస్తీ యువతని ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జయమ్మ, శోభన్ బాబు, బబ్లూ, రాజేశ్వర్, తదీతర యువకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో బాధితులకు ఓదార్పు



**అల్లాదుర్గం జనవరి 17 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 38 చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. సీఎం సహాయం నిధి కింద పెట్టుకున్న బాధితులకు మంజూరైన మొత్తం పదిహేను లక్షల రూపాయల. 38 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి కింద ఆదుకోవడం జరుగుతుందని దీనివల్ల ఎంతోకొంత లబ్ధిదారులకు ఓదార్పు అందుతుందన్నారు. మెరుగైన వైద్యం కోసం వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, కాంగ్రెస్ నాయకులు చెన్నప్ప, చంద్రశేఖర్, ప్రభు, సదానందం, మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, సురేష్, విట్టల్ రెడ్డి, బేతయ్య, విట్టల్, జైపాల్, తదితరులున్నారు.

## సాక్షర భారత్ కార్యక్రమం పున : ప్రారంభించాలి

– సాక్షర భారత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్



**సిద్దిపేట బెజ్జంకి జనవరి 17 (ప్రజా జ్యోతి):**

బెజ్జంకి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే డాక్టర్ .. కవ్వంపల్లి సత్యనారాయణలతో కలిసి .బెజ్జంకి మండల సాక్షర భారత్ కో–ఆర్డినేటర్లు సానుకూలంగా స్పందించిన మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాల .. ఈ సందర్భంగా సాక్షరభారత్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గల ఉదయ్ కుమార్.. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాక్షర భారత్ కార్యక్రమాల ద్వారా అక్షరాస్యతను, ఇతర అభివృద్ధి పథకాలు అమలు చేయటం వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశాము. అన్నారు. మాకు గత ప్రభుత్వం విధులకి తీసుకుంటామని చెప్పి మొండి చెయ్యి చూపించిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం సాక్షర భారత్ కార్యక్రమం ప్రారంభించింది కనుక ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అబద్ధపు మాటలకి లై డిటెక్టర్లు పేలిపోయేలా ఉన్నాయి

– ఈడీ, ఏసీబీ మొదటి విచారణలోనే నీ కళ్ళల్లో భయం....
కేటీఆర్ చిప్ప కూడు తప్పదు
– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లైవ్ డిటెక్టర్ పరీక్షకి సిద్ధమా అని సవాల్ విసరడం ఏమిటి కెటిఆర్ ? ఆ అర్హత కెటిఆర్ కు ఉందా అనే దానిపై శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, సంధ్య రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటిఆర్ ఈడీ ఆఫీస్ నుండి బయటకు వచ్చి మీసాలు తిప్పుతున్నాడు, ముఖ్యమంత్రి ని లైవ్ డిటెక్టర్ టెస్ట్ చేయాలి అంటుండు, కేటీర్ వ్యాఖ్యలు చూస్తుంటే కామెడీ సీన్స్ గుర్తుకొస్తున్నాయి అన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్ళాడు పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడు, నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు విదేశాలకు పంపిస్తే తప్పు కదా ? రేవంత్ రెడ్డి ని లై డిటెక్టర్ కు రమ్మనే అర్హత కేటిఆర్ కు లేదని, నువ్వు లోపల ఎంత భయపడ్డావో అందరికి అర్థం అవుతుందని అన్నారు. అవినీతే లేదంటాడు, లొట్టపీసు కేసు అంటాడు, లొట్టపీసు కేసు అయితే నీకు ఎందుకు అంత భయమని అన్నారు. రేవంత్ రెడ్డి పై 80 కేసులు ఉన్నవి, నీలాగా లొట్టపీసు కేసులు కాదు ఏ రోజు భయపడలేదు ధైర్యంగా ఎదుర్కున్నాడు, నువ్వు 55 కోట్లు దోచుకున్న దొంగవు నీకు విచారణ, జైలు కూడు తప్పదు అని అన్నారు. కేటిఆర్ మున్సిపల్ మంత్రి గా దోచుకున్నవి అన్ని కక్కిస్తాం, నువ్వు 6 నెలలు చంచల్ గూడ జైల్ లో ఉండటం ఖాయమని నీకు ఏ దారి లేదు జైలుకు పోవడమే తప్ప, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. మీరు ముక్కు నేలకు రాసి బట్టలు లేకుండా తిరిగినా ప్రజలు మిమ్ముల్ని నమ్మరు అన్ని కేసులు విచారిస్తే కెటిఆర్ 60 సంవత్సరాలు బయటకు రాడు, అవినీతి పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారు. అతి చిన్న బీఆర్ఎస్ పార్టీకి అన్నికోట్ల పార్టీ ఫండ్ ఎక్కడిది కేటీర్ అని ప్రశ్నించారు.

# కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల జారీ పిఎసి చైర్మన్ గాంధీ

– మార్గదర్శకాలను ఖరారు చేసిన సర్కారు
– క్షేత్రస్థాయి పరిశీలనకు ముసాయిదా
– గ్రామసభలో ప్రదర్శించిన తర్వాత ఆమోదం
– సభ్యుల మార్పులు, చేర్పులకు అవకాశం
– రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ



**శేరిలింగంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి):**

ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలు కై ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరిగే అర్హుల ఎంపిక సర్వే కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ లో జరుగుతున్న సర్వే కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొని సర్వే జరుతున్న తీరు ను పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ...ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని,ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని, నిజమైన లబ్ధిదారులందరికి న్యాయం జరుగుతుందని, సర్వే కోసం వచ్చినా అధికారుల బృందానికి వాస్తవాలు చెబుతూ అన్ని వివరాలను అందించాలని,తప్పుడు సమాచారం ఇవ్వకూడదని,ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయి అన్నారు. ఈ చక్కటి సదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుంది. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారు అని,ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారూ,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని, ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎ.ఎం.సి కె.శ్రీనివాస్, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సి.ఓ ముస్తఫా, నాయకులు పాండుగౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, రవీందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా శ్రీ మహా గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జనవరి 17(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ గుడిలో మహా గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బాలరాజు, నరసింహా, జి నరసింహా, ఇంద్రసేన గుప్తా,సత్యయ్య, శంకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి,పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి , గౌరిశెట్టి శివ పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ ను అరెస్ట్ చెయ్యాలి.

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ జనవరి 17(ప్రజా జ్యోతి )**

సంక్రాంతి రోజు ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యం పై చేసిన వాక్యాలను నిరసిస్తూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై, అంబేద్కర్ పై,ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యం పై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యం పై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని, గతంలో కూడా జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని ,మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీనివెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడమేనని అన్నారు. బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని కానీ నేడు సనాతన లేక మను ధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాడరని ఎందుకంటే వారికి ఆ పదం పైన కూడా అభ్యన్తరకారమేనని అన్నారు.ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి,కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని కానీ నిజం తెలియడం కొద్ది రోజుల్లోనే తెలుసుకొని వారిని గద్దె దింపుతారని అన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్రం కోసం అమరులైన భగత్సింగ్,చంద్రశేఖర్,సుభాషచంద్ర



బోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడమేనని అన్నారు.ఆర్ ఎస్ వైస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, బ్రిటిష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి స్వాతంత్ర్య సమరయోధులు లేరు ,ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మరోసారి స్వాతంత్ర్యం పై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్ ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,ఉపాధ్యక్షుడు రాములు, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, నాయకులు ఇమామ్, సోమన్న, సామెల్ ,బాబు, అయోధ్య, యాదగిరి, ఆశప్ప, జంబూ లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

**- దుబ్బాకలో పార్టీ జెండా ఆవిష్కరణ**

**దుబ్బాక, ప్రజాజ్యోతి:**

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నారని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ జెండావిష్కరణ చేశారు. అనంతరం జి.భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు ,నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు దోహద పడతాయని తెలిపారు. ఈ మహాసభల బహిరంగ సభ జనవరి 25న జరుగుతుందని ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్,బీవీ రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక ,రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తుందని విమర్శించారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం హరిస్తూ కార్మికులను, రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు మేలు చేసే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను గుండు గుత్తగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తూ అంబానీ, అధాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని మండిపడ్డారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనే పేరుతో ప్రజాస్వామ్యం ,ప్రజల



హక్కుల పై, రాష్ట్రాల హక్కులపై, రాజ్యాంగంపై ,దాడి చేస్తూ రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు చేస్తుందని విమర్శించారు.ప్రజలపై నిరంతరం నిత్యవసర వస్తువుల సరుకులతో పాటు అనేక వస్తువులపై జిఎస్టి రూపకంగా టాక్సీలు వసూలు చేస్తూ బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ దేశాన్ని లూటీ చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మహాసభలలో ప్రజా సమస్యలనే ఎజెండాగా తీసుకొని, దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు,దేశాన్ని రక్షించేందుకు భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని తెలిపారు. జనవరి 25న జరిగే భారీబహిరంగ సభలో ప్రజానీకం కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి నవీన,దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ ,సాజిద్ ,లక్ష్మినరసయ్య, భత్తుల రాజు ,మెరుగు రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష

**దుబ్బాక,ప్రజాజ్యోతి :**

తేది 18.01.2025 శనివారం రోజున ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు 6వ తరగతి ప్రవేశం కొరకు 5వ తరగతి చదువుచున్న విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష దుబ్బాక మండలంలో వివేకానంద విద్యాలయము నందు నిర్వహించడం జరుగుతున్నదని ఎంఈఓ ప్రభుదాస్ అన్నారు, 144 మంది విద్యార్థులు హాజరవుతున్నారు అని అన్నారు. మిరుదొడ్డి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిరుదొడ్డి నందు నిర్వహించబడుచున్నది. 134 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. పరీక్ష ప్రశాంత నిర్వహణకు గాను పోలీసు బందోబస్తు వైద్య సదుపాయము. త్రాగునీరు ,కరెంటు ,ఫ్యాన్లు మూత్రశాలలు, తదితర సౌకర్యాలను కల్పించాము అని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షను రాయవలసిందిగా ఆహ్వానిస్తున్నాము అని తెలిపారు.



# పాత్రికేయులందరికీ ఆరోగ్య భద్రత ఇవ్వాలి

**-విజయ్ కుమార్ నారమళ్ళ ఎం జె ఎస్ ఎస్ అధ్యక్షుడు**

**తొగుట జనవరి17( ప్రజా జ్యోతి ):**



జర్నలిజం ఒక బాధ్యత,నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల్ని ప్రభుత్వ అధికారులకు, ప్రజా నాయకులకు చేరవేసే ఒక సైనికుడు జర్నలిస్ట్. ఎలాంటి వేతనాలు లేకుండా, ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ, తన వృత్తిని దైవంగా భావిస్తూ, కుటుంబాన్ని ప్రాణాల్ని కూడా లెక్కచేయకుండా ధైర్యంగా అవినీతిపరుల అక్రమాలని బయటపెట్టే ఒకే ఒక్క నిజమైన నాయకుడు జర్నలిస్ట్. అలాంటి నిజాయితీ గల వ్యక్తికి, ఈరోజు ఆరోగ్య భద్రత లేకుండా పోయింది. విధి నిర్వహణలో భాగంగా చాలామంది విలేకరులు, తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారు, కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయి, రాజకీయ నాయకులు తము చేసే కార్యక్రమాలను జర్నలిస్టుల సహాయంతో పత్రికల్లో, ప్రచారం చేసుకుంటూ ఉంటారు, అదే జర్నలిస్ట్ ఆపదలో ఉన్న, మరణించిన, ఆ కుటుంబాన్ని ఆదుకునే నాధుడే లేడు, ఆదుకోవడం పక్కన పెడితే కనీసం పరామర్శించే దిక్కులేదు. జర్నలిస్టుల పేరుతో ఎన్నో సంఘాలు ఉన్నప్పటికీ, చెట్టు పేరు చెప్పి ఫలాలు అమ్ముకున్నట్లు, వారి స్వప్రయోజనాల కోసమే సంఘం తప్ప, సంఘంలోని సభ్యుడికి ఏమైనా ఆపద వస్తే, ఆదుకోవాలనే ఆలోచన మిగతా పాత్రికేయులకు రాకపోవడం, బాధాకరం, సంఘాలు ఉన్నదే మనల్ని మనం ఆదుకోవడానికి, ఒకరికొకరు ధైర్యంగా ఉండనికి, కొంతమంది స్వార్థ పాత్రికేయుల కారణంగా మిగతా పాత్రికేయులకు, సంఘాల పైన నమ్మకం పోయినట్టుగా ఉంది. ఇకనైనా జర్నలిస్టు సంఘాలు ఒక తాటిపై వచ్చి ,రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా, తమ వంతుగా సహాయం చేస్తూ, ప్రభుత్వాన్ని ప్రజా నాయకుల దృష్టికి మన సమస్యలు తీసుకువెళ్లాలనీ, ప్రతి నెలలో ఒక పాత్రికేయుడు ప్రాణాల్ని కోల్పోతున్నాడు, స్పందించేవారు లేరు, కుటుంబాలకు భరోసా ఇచ్చేవారు లేరు, ప్రభుత్వం అలాగే ప్రజా నాయకులు విలేకరులకి ఆరోగ్య భద్రత ఇవ్వాలని విజయ్ కుమార్ నారమళ్ళ డిమాండ్ చేశారు.

# సాగుకు యోగ్యం లేని భూములకు రైతు భరోసా కట్



**జగదేవపూర్: జనవరి17 (ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండలంలోని పీర్లపల్లి గ్రామంలో జరుగు తున్న సాగుకు యోగ్యం కాని భూముల సర్వే ను జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం భూభారతి పోర్టల్ లోని సాగుకు యోగ్యమైన భూములు కి మాత్రమే ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇండ్ల లేఅవుట్ లు, రోడ్లు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు, రాళ్ళు రప్పల తో నిండి సాగుకు పనికి రాని భూములను వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ సిబ్బంది గ్రామాల వారీగా గుర్తించి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాత అట్టి భూములకు రైతు భరోసా ఆపివేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలతాసిల్దార్ కృష్ణమోహన్, ఎంపిడిఓ యాదగిరి, ఎంపీవో ఖాజ మొహిద్దీన్, మండల వ్యవసాయ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, మండల సర్వేయర్ నవీన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సమత, రికార్డు అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై, మహిళా ఆత్మహత్య

దుబ్బాక, ప్రజాజ్యోతి:



మద్యానికి బానిసైన మహిళ, కుటుంబ సభ్యులతో గొడవపడి, క్షణికా వేశం లో గడ్డి మందు తాగి ఆత్మ హత్యా యత్నం చేయగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన ఘటన దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం. .బల్వంతపూర్ గ్రామానికి చెందిన సౌడు నాంపల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తూ, భార్య సౌడు రాజమణి (48), పిల్లలతో నివాసం ఉంటున్నాడు. గత కొంతకాలంగా రాజమణి మద్యానికి బానిస కావడంతో, మద్యం మానేయాలని విషయంలో తరచూ ఇంట్లో భార్యా, భర్తకు గొడవలు జరిగేవి. గతంలో నాలుగు సార్లు రాజమణి ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబ సభ్యులు కాపాడారు. ఈ క్రమంలో ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం మద్యం తాగిన రాజమణి ఇంట్లో గొడవ చేయగా, భర్త మందలించి బయటకు వెళ్లాడు. దీంతో మద్యం మత్తులో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగిన రాజమణి, ఈ విషయాన్ని భర్తకు చెప్పింది. వెంటనే భర్త ఆమెను 108 వాహనంలో చికిత్స నిమిత్తం సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం రాజమణి మృతి చెందింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## లింగారెడ్డిపేటలో కొడుకును చంపిన తండ్రి

– పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

మనోహరాబాద్, జనవరి 17 ( ప్రజా జ్యోతి )




మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని లింగ రెడ్డి పేట గ్రామంలో కొడుకు రోజు తాగి తల్లిదండ్రులను వేధిస్తున్నాడని, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రోజు జులాయి గా తిరిగి వచ్చి మద్యం త్రాగుతూ ఉండేవాడని తల్లిదండ్రులు మందలిస్తే మిమ్మల్ని చంపుతానని అనే వాడని, గురువారం,సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు తండ్రి తో గొడవ పడ్డాడని విసుగు చెందిన తండ్రీ మాదాసు దుర్గయ్య తన కొడుకు మాదాసు శ్రీకాంత్ 29 ను నిన్న రాత్రి 12 గంటల సమయంలో నిద్ర పోతుండగా కత్తి తో నరికి చంపి హతమార్చాడు. మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ తో పాటు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా పనిచేయుటకు అర్హులైనఅభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణ

సంగారెడ్డి, జనవరి 17, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

గిరిజన ఆశ్రమపాఠశాలలు నారాయణఖేడ్ (బాలురు – బాలికలు) యందు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా పరిచేయుటకు దరఖాస్తు ఆహ్వానిసున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణఖేడ్ (బాలురు ) ఆశ్రమ పాఠశాల యందు (గణితం–1, తెలుగు –1, బయో సైన్స్–1) నారాయణఖేడ్ (బాలికలు) ఆశ్రమ పాఠశాల యందు ( గణితం–1, ఇంగ్లీష్ –1) సబ్జెక్టులు బోధించుటకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నారు. డిగ్రీతోపాటు బి.ఎడ్, టెట్ పేపర్ –1,2 ఉత్తీనులైన అభ్యర్థులు హరువులని అనుభవం కలిగిన సైనికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడును. ఆసక్తి గల అభ్యర్థులు తేది:–27–01–2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు , సంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయము నందు సంప్రదించగలరని ఆయన వివరించారు.

# సాగుకు యోగ్యం కానీ భూములు పక్కాగా పరిశీలించండి

– జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు

– తంగడపల్లి గ్రామంలో సాగుకు యోగ్యం కానీ భూముల పరిశీలన

చేవెళ్ల జనవరి 17(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో రైతు భరోసా పథకం సంబంధించి పంట సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలనలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు తాసిల్దార్ కృష్ణయ్య వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా



జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ.. పరిశీలనలో ప్లాట్లు మరియు వెంచర్లు ఉన్నట్టువంటి భూములను గుర్తించామన్నారు. సాగుకు యోగ్యం కానీ భూముల పరిశీలనను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేశ్వర్ రెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్, పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

– బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

– అనుమానాస్పద వ్యక్తులు కనబడితే డయల్ 100 కు కాల్ చేయాలి

– హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్

హుస్నాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

ప్రతి బ్యాంకుల తోపాటు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ అన్నారు. హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న బ్యాంక్ మేనేజర్లు తో బ్యాంకుల ఫైనాన్స్ ల అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత, సీసీ కెమెరాల యొక్క పనితీరు గురించి శుక్రవారం హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి మాట్లాడుతూ బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పని చేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అల్లారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలన్నారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని, బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. బ్యాంకులలో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పగలు, రాత్రి విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తనిఖీలు చేస్తారని చెప్పారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్ఐ ల సెల్ నెంబర్లు అందుబాటులో



ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలాన్నారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో బ్యాంకులపై జరుగుతున్న సంఘటన పై బ్యాంకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల గురించి సైబర్ పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుంది డబ్బులు ఏవిధంగా ఫ్రిజ్ అవుతున్నాయి ఏ బ్యాంకు నుండి ఏ బ్యాంకు ట్రాన్సాక్షన్ అవుతున్నాయో ఎలా అమౌంట్ ఫ్రీజ్ అవుతుందో తదితర విషయాల గురించి బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేయుచున్నారని వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటన్ వచ్చే విధంగా కోఆర్డినేషన్ విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ ఓల్డ్ అయిన, ఫ్రిజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో వివిధ బ్యాంకుల మేనేజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకుల నోటిఫికేషన్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి17:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల కొరకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ఈ.నారాయణ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ చరిత్ర, పొలిటికల్ సైన్స్,వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, కంప్యూటర్ సైన్స్,వంటి సబ్జెక్టులకు పీజీలో జనరల్ 55%, ఎస్సీ మరియు ఎస్టీ అర్హత 50% అర్హత కలిగి ఉండాలని అన్నారు.దరఖాస్తు చేసుకోబోతున్న అభ్యర్థులు అటేస్టేడ్ కాపీలు జతపరిచి ఈనెల 21 తేదీలోపు కళాశాలలో ఇవ్వాలని అలాగే అభ్యర్థులు ఎంపిక తేదీని త్వరలో ప్రకటిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



## వ్యవసాయేతర భూములను గుర్తించాలి వ్యవసాయ అధికారి శ్రీ భూపతి జయశంకర్

మోమిన్ పేట్ జనవరి17 (ప్రజా జ్యోతి)

వ్యవసాయే తర భూములను గుర్తించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీ భూపతి జయశంకర్ పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పేట మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డి ఏ శ్రీ వినోద్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీ భూపతి జయశంకర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంగిశెట్టి చంద్రిక తో కలిసి వ్యవసాయ యోగ్యము కాని భూముల నిర్ధారణ కోసం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యము కానీ ఇల్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములను రియల్ ఎస్టేట్ లే అవుట్లు పారిశ్రమలు మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు రాలురప్పలు గుట్టలతో నిండి సాగుకు అణువుగా లేని భూములను గుర్తిస్తున్నామని వ్యవసాయ అధికారి అన్నారు రైతు భరోసా వేయటానికి పరిశీలన చేపడుతున్నామని అన్నారు గుట్టల భూములకు మైనింగ్ భూములకు రైతు భరోసా వర్తించదని




తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు నాగిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రైతు భరోసా అందేలా చూడాలి

- అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్
- సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా
- రైతు వేదిక వద్ద అధికారులతో భూ రికార్డుల పరిశీలన

యాచారం, జనవరి 17 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సాగుకు యోగ్యమైన భూములున్న రైతులందరూ రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ శుక్రవారం వ్యవసాయ అధికారులతో భూ రికార్డులను పరిశీలించి సమావేశం నిర్వహించారు. అనంతరం రైతు భరోసా విధి విధానాలపై అదనపు కలెక్టర్ అధికారుల కు పలు సూచనలు చేశారు. మొదట అధికారులు సాగుకు యోగ్యమైన యోగ్యం కానీ భూములను గుర్తించాలని అన్నారు. సాగుకు యోగ్యం కాని భూములు, మైనింగ్ భూములు, ఇంతకుముందు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను గుర్తించాలన్నారు. గుట్టలు లేఅవుట్ చేసిన భూములు, ఫార్మాసిటీలో భూములు ఇచ్చిన రైతులకు రైతు భరోసా వర్తించదని పేర్కొన్నారు. గ్రామాల్ సర్వే చేసిన భూములకు సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. జీవో నెంబర్ 18 ప్రకారం



నిబంధనలు అనుసరించి సర్వే నిర్వహించాలని సాగుకు యోగ్యమైన భూముల వివరాలన్నీ సేకరించి ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభల ద్వారా తెలియజేసి ఫైనల్ చేసిన వివరాలు పోర్టల్ ద్వారా పొందుపరిచి నమోదు చేయాలన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వర్తించేలా అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, ఏపిడి సుజాత, ఎంఏఓ రవినాథ్, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, మురళి ఇతర ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాకతీయ రుద్రేశ్వర (రామప్ప) దేవాలయని దర్శించుకున్న అభిలాష్

జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల మెదపల్లి అభిలాష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రసిద్ధ కాకతీయ రుద్రేశ్వర (రామప్ప) దేవాలయము వెళ్ళారు ,కాకతీయ రుద్రేశ్వర (రామప్ప) దేవాలయము ప్రపంచ సాంస్కృతిక మరియు ప్రాకృతిక వారసత్వ సంరక్షణ సమితి యొక్క ప్రపంచ వారసత్వ జాబితాలో లిఖించదమైనది.కాకతీయులు నిర్మించిన దేవాలయములలో రామప్ప దేవాలయ ము అత్యంత మనోహరమైనది. ఈ ఆలయమును కాకతి గణపతి దేవుని సేనాధ్యక్షుడైన రేచర్ల రుద్రసేనాని సా.శ. 1213 లో నిర్మించినట్లుగా సమకాలీన శిలాశాసనము ద్వారా తెలియుచున్నది. ఈ దేవాలయం ప్రధాన శిల్పి రామప్ప పేరుతో రామప్పగుడిగా ప్రఖ్యాతి వహించుట బహుశా భారత దేశంలోనే అరుదుగా పరిగణించవచ్చు..ఈ ఆలయము తూర్పు దిశాభిముఖముగా వున్న ఎత్తైన అధిష్ఠానము మీద నిర్మించ బడి, గర్భగృహము, అంతరాలయము మరియు మూడువైపులా ప్రవేశ ద్వారములు గల మహామండపమును కలిగియున్నది. గర్భగృహము పైన నీటిలో తేలియాడే తేలికైన



ఇటుకలతో కలిగిన చతుస్థల విమానము, శుక నాసికతో నిర్మించబడినది. గ్రీవము, శిఖరము చతురస్రముగా వున్నవి. విమానపు భారమును తగ్గించుటకు తేలికైన ఇటుకలను ఉపయోగించి యుండవచ్చును. ఈ దేవాలయపు గర్భగృహమున ఎత్తైన పీఠముపై నల్లని నునుపురాతితో చెక్కిన పెద్ద శివలింగము కలదు. ఇందలి మహామండపము మధ్యభాగమున గల స్తంభములు, వాటిపై గల రాతి దూలములు రామాయణ, పురాణ, ఐతిహాసిక గాధలతో నిండైన అతిసుందర శిల్పములు కలిగియున్నవి. ఈ మహామండపము వెలుపలి అంచున పైకప్పు క్రిందిభాగమున అమర్చబడిన నల్లని రాతి ఫలకములపై వివిధ భంగిమలతో సర్వాంగసుందరముగా చెక్కబడిన మదనిక, నాగిని శిల్పములు కాకతీయ శిల్పకళలకు చక్కని తార్కాణములు, ఈ దేవాలయ ప్రాంగణములోని ఇతర కట్టడములలో నందిమండపము, కామేశ్వర, కాటేశ్వ రాలయములు, పాకశాల మరియు శాసన స్తంభ మండపము చూడదగినవి ఉన్నాయి.

## పురపాలక సంఘంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం



హుస్నాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘంలో శుక్రవారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 21 నుండి 24 వరకు వార్డులలో జరిగే వార్డు సమావేశాలలో కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు ప్రజలందరిని భాగ్యస్వామ్యం చేయాలన్నారు. సభలలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేద ప్రజలందరికీ మంజూరు చేయుటకు కృషి చేయాలని, వార్డు సభలలో సమిష్టిగా అందరూ పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



హుస్నాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారిలో కౌన్సిలర్ వల్లపు రాజు, పున్న సది, ఎండి హసన్, బూరుగు కృష్ణస్వామి, పూదరి వరప్రసాద్ గౌడ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, పచ్చిమట్ల రాధ, పిల్లి తిరుపతి, నాయిని రజిత, నగేష్, రవీందర్, గడిపే బాలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలం నూతన తహసిల్దార్ గా జయరాములు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి17:



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల నూతన తహశీల్దార్ గా జయరాములు శుక్రవారం రోజు బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా దామరిగిద్ద మండలం నుంచి కొత్తపల్లి మండల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.

## చౌదర్పల్లి లో కబడ్డీ టోర్నమెంట్స్



**బొంరాస్ పెట్ జనవరి 17 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పెట్ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో గురువారం రాత్రి ఫ్లడ్ లైట్స్ మధ్య జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఇందులో 16 జట్లు పాల్గొనడం జరిగింది. జూనియర్స్ విభాగంలో మొదటి స్థానం మేడిచెట్టు తండా , రెండో స్థానం చౌదర్పల్లి . మరియు సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం చౌదర్పల్లి, రెండవ స్థానం మిట్టకోడూర్ బహుమతులు గెలుపొందాయి. జిల్లా గ్రంథలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మాజీ వైస్ ఎం పి పి నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి దాతల సహకారం తో నిర్వహించడం జరిగిందని రాజేష్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరకద్రత్వాన్ని, నాయకత్వ లక్షణాలను నిర్మాణం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, కురుమయ్య, వెంకటయ్య, దశరథ్, నర్సిములు, తిరుపతయ్య,రమేష్,పండు వివిధ జట్ల ప్లేయర్స్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## మైసమ్మ గడ్డ తండాలో విషాదఛాయలు

**-ఒకరు మృతి ,మరొకరికి తీవ్ర గాయాలు.**



**బొంరాస్ పెట్ జనవరి 17 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పెట్ ఎస్సై అబ్దుల్ రహుఫ్ తెలిపిన వివరాల... ప్రకారంమండల పరిధిలోని బుర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలో అనుబంధ తండ మైసమ్మ గడ్డ తండా కు చెందిన రాము నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కుమారుడు అయినటువంటి వెంకటేష్ (21) , మరియు తన అనుచరుడి పుల్య కుమారుడు సంతోష్ (22) ఈరోజు (శుక్రవారం) ఇంటి నుండి పరిగి ద్విచక్ర వాహనం TS 34 H 7307 పై వెళ్తుండగా పరిగి నుండి అతివేగంగా వస్తున్న డీసీఎం MH 13 DQ 1986 డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బైక్ ను ఢీకొట్టడంతో తన కుమారుడు అయినటువంటి వెంకటేష్కు తలపై గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. వారిని కొడంగల్ గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురికి తరలించడం జరిగింది. సంతోష్ ను పరిగి హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. డీసీఎం డ్రైవర్ పై మరియు యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని తెలిపారు.

# 20వతేదికి ముందే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**- బిబిబిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**జడ్చర్ల జనవరి 17 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన రైతు భరోసా,రేషన్ కార్డుల జారీకి అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని శుక్రవారం రోజు నవాబుపేట మండల పరిధిలోని పోమాల గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను ఆమె ఈ సందర్భంగా పరిశీలించారు. రైతు భరోసా కు ఏ విధంగా వ్యవసాయయోగ్యమైన భూములను గుర్తిస్తున్నారనే విషయాలను గురించి బృందం అధికారులను అడిగి తెలుసుకున్నారు. డి.టి.సి.పి., ముడా లే అవుట్ లు,మైనింగ్ భూములు,సర్వే నెంబర్ వారీగా రైతుల జాబితాలను పరిశీలించి వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి అర్హుల జాబితా రూపొందిస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. రేషన్ కార్డుల జారీకి రేషన్ కార్డులు లేని వారి జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హుల జాబితా రూపొందించేందుకు పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు.అర్హుల జాబితా రూపొందించి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో ప్రదర్శించి చదివి ఆమోదించాలని,ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని, లబ్ధిదారుల జాబితాను పూర్తి పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం

**- రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్**

**కల్వకుర్తి, జనవరి 17 ( ప్రజా జ్యోతి ) :**




జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం అని రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్ అన్నారు. పట్టణంలోని టిఎస్ యుటి ఎఫ్ భవనంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి డివిజన్ టియుడబ్ల్యూజే ఐజేయు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరై మాట్లాడుతూ నిబద్ధత, నిబందనలు కలిగిన ట్రేడ్ యూనియన్ అంటే టి యు డబ్ల్యూ జే ఐజేయు సంఘం అన్నారు. నిరంతరం జర్నలిస్టుల హక్కుల సాధన, పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఆనంతరం కల్వకుర్తి డివిజన్ పరిధిలో 74 మంది సంఘం సభ్యత్వం తీసుకున్నారు, సభ్యత్వం డబ్బులు జిల్లా అధ్యక్షుడు సంఘం సభ్యులు రాష్ట్ర కార్యదర్శి కి అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బి రామకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య, శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన సంఘం సభ్యత్వం పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట లు తదితరులు పాల్గొన్నారు.

# జాతర విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్, జనవరి 17 ప్రజా జ్యోతి**

సింగోటం జాతర విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శుక్రవారం సింగోటం జాతరలో భక్తులకు ఏర్పాటు చేసిన జాతర వసతులను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.జాతరలో భక్తుల కు ఇబ్బందులు అధికారులు ర్యవేక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారుల ఆదేశించారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమైన జాతర ఈనెల 21 వరకు కొనసాగుతుందని ఇప్పటికే భక్తులు పెద్ద ఎత్తున లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటున్నారని శుక్రవారం సాయంత్రం జరగనున్న రథోత్సవం కార్యక్రమానికి భక్తులు వివిధ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున వస్తారని అందుకు అనుగుణంగా వసతులు కల్పించాల్సిందిగా వివిధ శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటుచేసిన స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు జాతర పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని భక్తులందరూ స్వామివారిని దర్శించుకునేందుకు నేటి రాత్రి జరగనున్న బ్రహ్మోత్సవాల లో భాగంగా రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భక్తులకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు అందించాలని,24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని అత్యవసర పరిస్థితిలో వినియోగించేందుకు అవసరమైన అంబులెన్స్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రధమ చికిత్సకు అందించాల్సిన మందులను అందుబాటు లో ఉంచుకోవాలని ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వైద్యులకు వెంటనే స్పందించాలన్నారు.

## షాబాద్ మండల కేంద్రంలో పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రైతు మహా ధర్నా



-రైతు మహా ధర్నాలో ప్రసంగిస్తున్న మాజీ ఐటీ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు

- మాజీ మంత్రులు సబితా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ

-రైతు ధర్నాలకు దిగిన బీఆర్ఎస్ నాయకులు

-15000 వేలు రైతు బంధు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్

షాబాద్ జనవరి 17 (ప్రజా జ్యోతి)

షాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ రైతు మహా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారానా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.కేసీఆర్ మీకు



బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు రూ. 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే... రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబందును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ యువనేతలు కార్తీక్ రెడ్డి, అవినాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, నాగేందర్ గౌడ్, ఆంజనేయులు, స్వప్న, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, నాయకులు నక్క శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, పులేందర్ రెడ్డి, ముఖ్రం ఖాన్, ఇమ్రాన్, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు....

# అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ది పొందాలి

- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి
- ఎంపీడీవో నరేందర్ రెడ్డి

యాచారం, జనవరి 17 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. మండల పరిధిలో శుక్రవారం యాచారం, చింతపట్ల, గున్గల్ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ది కోసం అధికారులు నిర్వహిస్తున్న సర్వేను ప్రత్యేక అధికారి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డులు ప్రామాణికంగా ఉండడంతో ఎంతోమంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులందరు రేషన్ కార్డుల లబ్ది పొందేలా చూడాలన్నారు. భూమిలేని అర్హులైన పేదలంతా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేసేలా అధికారులు



చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రజలంతా సంక్షేమ పథకాల లబ్ది పొందేలా అధికారులు సర్వేకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ ఒ శ్రీలత, ఈసీ శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో బాలికల వసతి కోసం కోటి 50 లక్షల

రాయపోల్/ దౌల్తాబాద్ జనవరి 17 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాడానికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ రావడం జరుగుతుందని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇందిరమ్మ మోడల్ హౌస్, తెలంగాణ మోడల్ స్కూల్లో బాలికల వసతి కోసం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన




భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకోసం మండల కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, కర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ కు స్వాగతం తెలియజేసిన బిజెపి నాయకులు



(ప్రజా జ్యోతి) జనవరి/17/2025

క్రిష్ణ మండల నూతన మండల రెవిన్యూ అధికారిగా వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శుక్రవారం తాసిల్దారును కలిసి శాలువాతో సన్మానించిన జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప, ప్రధాన కార్యదర్శి దందు రాఘవేంద్ర, మాజీ ఉపసర్పంచ్‌లు బి శంకప్ప,కుమ్మరి తిమ్మప్ప, సీనియర్ నాయకులు శక్తి సింగ్ ఉప్పరి తిప్పన్న, బీజేవైఎం నాయకులు సచిన్ బట్, జనార్దన్ గౌడ్, గురుపు మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలి

-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్





నాగర్ కర్నూల్,జనవరి 17 ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా ఈనెల 23 నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని తిమ్మాజీపేట మండల ప్రత్యేకాధికారి,జిల్లా విద్యార్థి ఏ. రమేష్ కుమార్ కార్యదర్శిలకు సూచించారు.మండలంలోని మరికల్, ఇప్పలపల్లి, పుల్లగిరి, తిమ్మాజీపేట గ్రామాల్లో కొనసాగుతున్న అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26న ప్రారంభించనున్న నందున ఇందుకు సంబంధించిన ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్ధిదారుల ఎంపికలు గ్రామాల ప్రజలకు ఏ విధమైన అపోహలకు తావు ఇవ్వకూడదన్నారు. ఈ నెల 23,24 తేదీల్లో నిర్వహించే గ్రామ సభల్లో వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు ప్రదర్శించి చదివి వినిపించి ఆమోదం పొందాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని అన్నారు.

# రామకోటి ముగ్గులపోటీ విజేతలకు బహుమతుల ప్రధానం

**- సంస్కృతి, సాంప్రదాయలకు అద్దం పట్టేవే ముగ్గులు**

**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**




రాయపోల్ జనవరి 17 ప్రజా జ్యోతి

హిందువులు పవిత్రంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించు కొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 455 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి తీర్థాల విజయలక్ష్మీ, ద్వితీయ బహుమతి మంజుల, త్రుతీయ బహుమతి కవిత గెలుపొంద గా 50 మందికి కన్సలేషన్ బహుమతులను సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు శుక్రవారం నాడు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు ఉన్నాయన్నారు. ప్రతి మహిళా కూడా నువ్వా, నేనా అన్నట్టుగా పోటీ పడి మరీ ముగ్గులు వేశారన్నారు. గత 25 సంవత్సరాలనుండి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్, గంగిశెట్టి ఉమేష్, ఉప్పల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాలను సందర్శించిన డిఇఓ





నాగర్ కర్నూలు, జనవరి 17 ప్రజా జ్యోతి

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజన వసతి, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో అమరవుతున్న పాఠశాల వివరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని డైనింగ్, కిచెన్, లైబ్రరీ, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించి స్టోర్ రూమ్ లో భద్రపరిచిన బియ్యం నిల్వలు, కూరగాయలు,ఇతర సరుకులను పరిశీలించి తరగతి గదిలో విద్యార్థుల ప్రమాణాలను బోధన పద్ధతులను పరీక్షించి పాఠశాలలోని ఖాళీలు తదితర వివరాలను ప్రిన్సిపల్ తో అడిగి తెలుసుకున్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**- రుణమాఫీ సాధన పోరాట రైతు జేఏసీ నాయకులు**

**- రైతు జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేత**

కల్వకుర్తి, జనవరి 17( ప్రజా జ్యోతి)

అర్హులైన రైతులందరికీ వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు పోరాట సమితి నాయకులు బండల రామచంద్రారెడ్డి, తలసాని కృష్ణారెడ్డి కృష్ణ గౌడ్,అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ అయ్యిందని ముఖ్యమంత్రి మంత్రులు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు అలా చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా



ఆందోళనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోవర్ధన్ రెడ్డి, దేశం పుల్లారెడ్డి, మదన్ మోహన్ రావు, డొక్కలింగం, కడల మల్లేష్, బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, బసవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, కల్వకుర్తి ఊరుకొండ వంగూరు చారగొండ మండలాల రైతులు జేఏసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొల్చారంలో ఘనంగా ఉరుసు దర్గా వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు

**- ఎస్సై మహమ్మద్ గౌస్**

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రం కొల్చారంలో శుక్రవారం జరిగిన హజ్రత్ సయ్యద్ షేక్ షహబుద్దీన్ దర్గా వద్ద ఉర్సె షరీఫ్ ఘనంగా నిర్వహించారు. కొల్చారం షరీఫ్ లో గంధం రాత్రి 8 గంటలకు బయలుదేరి ఊరేగింపుగా తరలి వచ్చి దర్గాకు చేరుకుంది . రాత్రి 10:30 గంటల నుండి మొహమ్మద్ రఫీఖ్ గుల్జార్ ఖవ్వాల్ పార్టీ ఆఫ్ హైదరాబాద్ వారి కవ్వాలీ జరిగింది.ఉరుసు ఉత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా రోడ్డుపై బారికేడ్లు పెట్టారు.శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. కొల్చారం కేంద్రంలోని షేక్ షాబుద్దీన్ దర్గాలో ఉరుసు కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు శు క్రవారం ఘనంగా జరిగాయి. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ చేశారు.





# సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి

సిద్ధిపేట ప్రజాజ్యోతి :

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని 25న జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం పార్టీ సభ్యులు, , కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, అసంఘటిత రంగా, సంగటిత రంగ కార్మికులు, కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని బహిరంగ సభను, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల జయ ప్రధానికి శుభసూచికంగా సిపిఎం జెండాను ముస్త్యాల గ్రామంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృత పరిచేందుకు భవిష్యత్తు పోరాటాలను రూపకల్పన చేసుకునేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని ఈ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించి రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల కష్టాలను దూరం చేసే విధంగా మతోన్మాద



బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా కార్పోరేటు విధానానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సెక్టార్ను ప్రోత్సహించే లా రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమసమాజ స్థాపనకై ఎర్రజెండా ముందుకు సాగుతుందని సంగారెడ్డి పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభను, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్, పార్టీ సభ్యులు కొంగరి కృష్ణమూర్తి, చింతకింది దానియల్, కర్రె సత్తయ్య, తరిగొప్పుల సహదేవులు, యాడారం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి జిల్లా రవాణా అధికారి కొండల్ రావు

సిద్దిపేట ప్రజాజ్యోతి :

వాహన దారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని జిల్లా రవాణా అధికారి కొండల్ రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో డీసీఎం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు బీపీ, సుగర్, కంటి పరీక్షలు, జనరల్ చెకప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా అధికారి కొండల్ రావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి డ్రైవర్లు వైద్య పరీక్షల చేయించుకోవాలని సూచించారు. వాహన దారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని అవగాహన కల్పించారు. మానవ తప్పిదం, అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ శంకర్ నారాయణ, ఏ ఎంవీఐ లు శ్రీకాంత్ రెడ్డి, నేహ, కానిస్టేబుల్లు రవీందర్, విక్టోరియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కనులపండుగగా సింగోటం లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు





**-అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి తేరు ఉత్సవం**

**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

నాగర్ కర్నూల్, జనవరి 17 ప్రజా జ్యోతి

సింగోటం లక్ష్మీ నరసింహ జాతర ఉత్సవాలు ఘనంగా కొన సాగుతున్నాయి. శుక్రవారం నరసింహ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది,తేరును లాగేందుకు భక్తులు పోటీ పడగా రథాన్ని లాగిన వారు గోవిందా నామస్మరణంతో ఆలయం ప్రాంగణాన్ని మార్మోగించారు.పూజా కార్యక్రమాలు భక్తి పారవశ్యం తో జాతర సందడిగా సాగింది.మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ లు పూజలు చేసి రథాన్ని లాగారు,వేలాది భక్త జన సందోహం మధ్య రథచక్రాలు కదిలాయి.లక్ష్మీ దేవమ్మ గుట్ట వద్ద ఉన్న శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం రథాన్ని తిరిగి యధా స్థానం వరకు లాగారు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులతో తినుబండారాలు, గాజులు, చెరుకుగడ దుకాణాలు కిట కిటలాడాయి.

# రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట ప్రజాజ్యోతి:

తెలంగాణ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల మద్దతు ధర రూ.7,550 ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తోందన్నారు. రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. గతంలో వడ్లు, పత్తి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పని చేశాయన్నారు. వడ్ల కొనుగోలు చేసిన 48 గంటలలో పేమెంట్ చేశామని పొన్నం తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు ,సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ,నాయకులు దారిపల్లి చంద్రం, మార్క సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సాగుకు యోగ్యమైన భూమికే రైతు భరోసా

రాయపోల్ జనవరి 17 ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాల క్షేత్రస్థాయి పరిశీలన శుక్రవారం మండల కేంద్రం రాయపోల్లో అలాగే మండల పరిధిలోని బేగంపేట, చిన్న మాసంపల్లి, రాంసాగర్ గ్రామాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ బాబు నాయక్, తాసిల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఏవో నరేష్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కింద సాగుకు యోగ్యమైన వాటికే అందుతుందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి 20 రోజులు 2023-24 లో 20 రోజులు ఉపాధి హామీ పనికి వెళ్లినవారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులన్నారు. అలాగే రేషన్ కార్డుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, సెక్రెటరీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ బాధితులకు అందజేసిన

**- డీసీ ఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్ర సేనారెడ్డి**

కొల్చారం (ప్రజాజ్యోతి)



నర్సాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహాయంతో మంజూ రైనా చెక్కుల ను శుక్రవారం నాడు అంసాని పల్లి పల్లి గ్రామానికి చెందిన వద్ద మంజుల 60 వేల రూపాయలు, అక్కమూల లావణ్య 19500, బోయిని అంజమ్మ 14,500 రూపాయలు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ నాయకులు డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గల్సా ఇంద్రసేనారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొర యాదగౌడ్, మాజీ ఎంపీటీసీలు సంఘమోల నారాయణ, తంబల సంగమేశ్వర్, గంగాపురం నర్సాగౌడ్, గడ్డమీద సతీష్, దొర ప్రవీణ్ గౌడ్ ,కమ్మరి శ్రీనివాస్ ,కుమ్మరి సురేష్, బోయిన మధు తదితరులు ఉన్నారు.

# క్లియర్ ప్రీమియం వాటర్ 38వ నేషనల్ గేమ్స్ ప్రారంభం

ముషీరాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి) :




పర్యావరణ సుస్థిరత దిశగా క్లియర్ ప్రీమియం వాటర్ ప్రతిష్ఠాత్మక 38వ నేషనల్ గేమ్స్ ఉత్తరా ఖండ్-25 భాగస్వామ్యం తో తన 100 శాతం ఆర్పిఇటీ బాటిల్ శ్రేణిని ప్రారంభించిందని ఆ సంస్థ ఫౌండర్ అండ్ సీఈఓ నయన్ షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగే ఈ క్రీడల్లో దేశంలోని అగ్రశ్రేణి అథ్లెట్లు పాల్గొంటారని తెలిపారు. ఈ మైలురాయి భాగస్వామ్యం హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో, జాతీయ వేదికపై స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందన్నారు. 38వ జాతీయ క్రీడల్లో భాగ స్వామ్యం కావడం, 100 శాతం ఆర్పీఈటీ బాటిళ్లను ప్రవేశ పెట్టడం తమకు గర్వకారణం అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు షరతులు ఎత్తేయాలి

**- తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య**

యాచారం, జనవరి 17 (ప్రజాజ్యోతి):



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని పేదలకు ఇస్తామన్నా రూ.12 వేలు ఉపాధిహామీ పథకానికి లింకు చేయడం ఉపసంహరించుకోవాలని ఎలాంటి షరతులు లేకుండా భూమి లేని పేదవారికి పథకం వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంజయ్య మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో ఏడాదిలో 20రోజులు పని చేసినవారికి ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదన్నారు. భూమిలేని కూలీలు ఎందరో ఉపాధి కోసం వలసలు వెళ్లారని విభిన్నమైన పని ప్రదేశాల్లో జీవనం కొనసాగించే వారందరికీ నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. భూమిలేని పేదలకు రూ. 12 వేలు ఇస్తామని మాట మార్చడం దుర్మార్గమే అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా భూమి లేని ప్రతి పేదవారికి పథకం వర్తింప చేయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్యకర్త అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే. మహా రెడ్డి భూపాల్ రెడ్డి.

కల్హే ర్. 17. జనవరి ప్రజా జ్యోతి..



సంగారెడ్డి జిల్లాలోని నారంకి నియోజక వర్గం నిజాంపేట్ మండలం మునిగే పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద హైమద్ పటేల్ గారు మరణించగా వారి అంత్య క్రియల కు హాజరై వారి కుమారులు బాబా, రఫిక్, ఆరిఫ్ గారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, లింగం, కాశీరాం, గంగారం, రంజాన్, హాలిమ్ పటేల్, ఆనంద్, నారాయణరెడ్డి, దేవగౌండా తదితరులు ఉన్నారు.

## చిన్న పీరు తండాలో రైతుభరోసా ప్రత్యేక సర్వే



నాగర్ కర్నూల్,జనవరి 17 ప్రజా జ్యోతి

రైతు భరోసా పతకంలో అర్హులైన గిరిజనులను గుర్తించడానికి శు క్రవారం విజనపల్లి మండల పరిధిలోని గిరిజన తండాలో వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించారు.గ్రామ పంచాయతీ వద్ద సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే వ్యవసాయ, రెవెన్యూ,పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించారు. గుట్టలను పట్టా చేసుకున్న పంట పొలాలలో ఇళ్ళు మరియు ప్లాట్స్ చేసుకున్నవారు,ఇతర కారణాల వల్ల సాగుకు యోగ్యంగా లేని భూముల సర్వే పై సర్వే చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి అర్హులైన ప్రతి రైతును గుర్తించాలని క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య,వ్యవసాయ అధికారి అఖిల్ కుమార్,మండల గర్థవర్ రాజు, గిరిజన తండా వాసులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

పరిగి, జనవరి 17 (ప్రజాజ్యోతి):



రోడ్డు దాటుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన జాతీయ రహదారి గడిసింగాపూర్ గ్రామంలో లో జరిగింది. వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో ఈ నెల 16 న దోమ మండలం కుమ్మరికుంటా తాండ పల్లు తాండ గ్రామ పంచాయతీకి చెందిన కెతావత్ సుభాష్ (29) రాయలసీమ రెస్టారెంట్ దగ్గర రోడ్డు దాటుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తలకు గాయం కాగా తీవ్ర రక్తస్రావం కాగా కాలుకు గాయాలు అయ్యి మరిణించాడని మృతుడి భార్యకు వరుసకు బావ అయన కెతావత్ తుల్స్య ఫోన్ ద్వారా తెలుపగా అక్కడ చేరుకున్నారు. మృతుడి భార్య కెతావత్ లక్ష్మీబాయి గుర్తు తెలియని వాహనం ఢీకొని తన భర్త మృతి చెందాడని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు జన్మదిన వేడుకలు







యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజుకు కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . వివిధ ప్రజా సంఘాల నాయకులు కృష్ణంరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**– జన్మదిన వేడుకలో భాగంగా డే అండ్ నైట్ కబడ్డీ పోటీలు**

కొడంగల్ జనవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :

యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ ఎం కృష్ణంరాజు జన్మదిన వేడుకలని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జాతీయ యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోడంగల్ మున్సిపల్ కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో డే అండ్ నైట్ కబడ్డీ పోటీలు నిర్వహించారు గెలుపొందిన టీంలకు కప్ మరియు మెడల్ బహుమతుల ప్రధానం చేశారు.అంతకు ముందు కోడంగల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు .

## అధిక ప్రమాద గర్భవతులను తొలిదశలోనే గుర్తించాలి

**–మాతా శిశు మరణాలను తగ్గించాలి డాక్టర్ స్రవంతి**

నాగర్ కర్నూలు, జనవరి 17 ప్రజా జ్యోతి



అధిక ప్రమాద గర్భవతులను తొలిదశలోనే గుర్తించి,మాతా శిశు మరణాలను తగ్గించాలని ఓర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ భవనంలో అర్మాన్ స్వచ్ఛంద సంస్థ వైద్య మరియు ఆరోగ్యశాఖ సంయుక్తంగా మాత శిశు మరణాలు తగ్గించాలనే ప్రధాన లక్ష్యంతో జిల్లాలోని ఏఎన్ఎం లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో అర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి మాట్లాడు అధిక ప్రమాద గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే ఏవిధంగా వారిని గుర్తించాలి లక్షణాలు, తీసుకునే తక్షణ చర్యలు, ప్రాథమిక చికిత్స, ప్రోటోకాల్స్,ఫోలో ఆప్స్ గురించి తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలకు, ఏఎన్ఎం లు ఈ విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి క్షేత్రస్థాయిలో అమలు పరిచినప్పుడు మాతా శిశు మరణాలు తగ్గు తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్,డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ రవికుమార్, పిహెచ్ఎన్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తలారి మల్లేష్ ముదిరాజు

**– యెన్నెపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు**

మొయినాబాద్ జనవరి 17 ( ప్రజా జ్యోతి)



గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ. సీనియర్ నాయకులు. గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా శు క్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించిన తలారి మల్లేష్ ముదిరాజ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ,యెన్నెపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు,యెన్నెపల్లి గ్రామానికి చెందిన సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్నెపల్లి కావలి రమేష్ ముదిరాజ్,,యెన్నెపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్,యెన్నెపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈదులకంటి కుమార్ ముదిరాజ్.కావాలి నవీన్ ముదిరాజ్, ఈదులకంటి శ్రీశైలం ముదిరాజ్, కావలి గణేష్ ముదిరాజ్, కావలి శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జడ్చర్ల వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచండి





**-బాదేపల్లి లోని పాత ఆసుపత్రిని ట్రామా కేర్ సెంటర్ గా మార్చండి**

**-బాలానగర్ 30 పడకల ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి**

**జడ్చర్ల జనవరి 17 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల లోని వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలని రోగులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల లోని వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో డాక్టర్లు ఇతర సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. వంద పడకలకు సరిపడే వైద్యులు అందుబాటులో లేరని వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ఇతర సిబ్బంది ఖాళీలు చాలా ఉన్నాయని వాటిని కూడా భర్తీ చేసి రోగులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. బాలానగర్ లోని 30 పడకల ఆసుపత్రికి అవసరమైనటువంటి ఉద్యోగులను భర్తీ చేయాలని ఇతర సౌకర్యాలను మెరుగుపరచాలని అనిరుద్ కోరారు. బాదేపల్లి లోని పాత ఆసుపత్రిని ట్రామా కేర్ సెంటర్ గా మార్చాలని దీనికి సంబంధించినటు వంటి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న అంబులెన్స్ స్థానాలలో కొత్త అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. క్రిటికల్ కేర్ యూనిట్ ను 100 పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరారు. జడ్చర్ల కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో అదనపు పడకలను చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంగా వెంటనే చర్యలు తీసు కోవాలని మంత్రిని దామోదర్ రాజనర్సింహ ను కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ జడ్చర్లలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో పాటుగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఇతర శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీహరి లతో పాటు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ , ఎండి హేమంత్, ఉమ్మడి జిల్లా డి ఎం హెచ్ ఓ డి జి హెచ్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 25 వసంతాల తర్వాత ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకుందాం నేస్తమా**

**- విద్యను అభ్యసించే రోజులే విలువైనవి మళ్లీ తిరిగి రాని రోజులు**

**- ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను పూర్వ విద్యార్థులు ఎన్నటికీ మరవలేం**

**- ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం.... ఉపాధ్యాయులు**




**కూకట్ పల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 -1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. సిద్దిపేట్ జిల్లా, నంగునూరు మండలం, నర్మెట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. నర్మెట హై స్కూల్ లో చదువుకున్న రోజులని, గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమతమ మనసులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన చిలిపి అల్లర్లు, ఆడిన ఆటలు, పాడిన పాటలు, ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నామ న్న భావన కలుగుతుందన్నారు. మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నామని అన్నారు. విద్యార్థి, విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లలు గా మాదిరిగా మారి ఆటపాటలతో, పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించి సంతోషంగా గడిపారు. అనంతరం ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాభ్యాసం, నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు.

## హెచ్చరిక సూచికలు ను ఏర్పాటు చేయాలి

**- జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీఎర్రబోలు రాజిరెడ్డి**





**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డు నర్సాపూర్ బైపాస్ జాతీయ రహదారి పై రోడ్డు దాటాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీఎర్రబోలు రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో జాతీయ రహదారి పై ప్రయాణికులు దాటలేని పరిస్థితి నెలకొంది. పలు ప్రమాదాలు జరిగాయి అన్నారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న చోట హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 17:**

శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామంలో ఓం ఫాజిల్ నగర్ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ ఉత్సవాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దర్గా వద్ద చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు సిలువేరు ఆంజనేయులు, వీరేశం, చింత స్వామి, ముత్యాలు, కమ్మరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు,